క్లుప్తంగా

విద్యార్థుల ఖిల్లా సందర్శన



ఖిల్లా వివరాలను తెలియజేస్తున్న నాయకులు

బాల్కొండ : బాల్కొండ ఖిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఖిల్లాను సందర్శించారు. ఈపర్యాటనలో ఖిల్లా గురించి వివరాలను పరిరక్షణ సమితి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు నర్సింగ్‌రావు, సభ్యులు సంతోష్, పవన్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యాసాయి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీవిద్యాసాయి హైస్కూల్ విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, అండర్ 16 బాలుర విభాగం రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్ పోటీల్లో పాల్గొన్నారు. ఓవరాల్ ఛాంపియన్‌లో ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శివచరణ్ అనే విద్యార్థి షాట్‌పుట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈనెల 18, 19 తేదీల్లో ఉస్మానియా యూనివర్శిటీలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల కరస్పాండెంట్ ఏనుగు గంగారెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ జాన్ సుందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎస్జీటీలు

వేల్పూర్ : కుల గణన సర్వే నిర్వహించిన ఎస్జీటీలకు ప్రభుత్వం రెమ్యూనరేషన్ చెల్లించాలని శుక్రవారం ఎంపీడీవో బాలకిషన్, తహసీల్దార్ సంతోష్‌కు టీచర్లు వినతిపత్రం అందజేశారు. ఎస్జీటీ ఉపాధ్యాయులు గతేడాది నవంబర్‌లో ఇంటింటికి వెళ్లి కుల గణన సర్వే పూర్తి చేశారన్నారు. సర్వే నిర్వహించి మూడు నెలలు గడుస్తున్నా రెమ్యూనరేషన్ విడుదల చేయడం లేదని, వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్జీటీ యూనియన్ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సొంత గూటికి మాజీ కాంగ్రెస్ యూత్ నాయకుడు



కాంగ్రెస్‌లో చేరిన శ్రీకాంత్

రెంజల్(బోధన్): కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా ప్రతినిధి అబ్బోల్ల శ్రీకాంత్ టీఆర్ఎస్ పార్టీని వదిలి సొంత గూటికి చేరారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నివాసంలో శుక్రవారం ఆయన పార్టీలో చేరారు. సుదర్శన్‌రెడ్డి కండువా కప్పి శ్రీకాంత్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్‌యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గైని కిరణ్‌లు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

బాల్కొండ : ముప్కాల్‌లోని ట్రాన్స్‌కో కార్యాలయంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను జిల్లా అధ్యక్షుడు నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. వినియోగదారుల పరిష్కారానికి ఫిర్యాదు రాకపోవడంతో అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. వినియోగదారులు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ, కిషన్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణ

బోధన్‌టౌన్ : సమాచార హక్కు చట్టం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు భుజంగ లింగం మాట్లాడారు.కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గిరిదర్, ఉపాధ్యక్షులు సాయికిరణ్ యాదవ్, జిల్లా సలహాదారులు సాంబశివరావ్, కార్యదర్శి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు సలీం తదితరులున్నారు.

ఇసుక అక్రమార్కులపై విజిలెన్స్ నివేదిక

- మోర్తాడ్, వేల్పూర్ మండలాల్లో ఇసుక దందా
- అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు
- అధికార పార్టీ నాయకులు, అధికారులకు వాటా
- రహస్యంగా విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు



సుంకెట్ పెద్దవాగు నుంచి ఇసుకను తవ్వుతున్న కూలీలు, తరలించడానికి సిద్ధంగా ఉన్న ట్రాక్టర్లు(ఫైల్)

మోర్తాడ్(బాల్కొండ): పెద్దవాగు నుంచి ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ శాఖ రహస్యంగా విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదికను అందించినట్లు తెలుస్తుంది. మోర్తాడ్, వేల్పూర్ మండలాల్లో ఇసుక తవ్వకాలు కొనసాగగా అధికార పార్టీ నాయకులు, కొందరు రెవెన్యూ, పోలీసు అధికారులకు వాటా ఉందనే కోణంలో విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. సుంకెట్ పెద్దవాగుతో పాటు, వేల్పూర్ మండలంలోని వాగులు,ఒర్రెల నుంచి ఇసుకను తరలించి అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు లబ్ధి పొందినట్లు నివేదికలో అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని విజిలెన్స్ అధికారులు నివేదికలో వివరించడం గమనార్హం. వారం రోజుల కింద విజిలెన్స్ అధికారులు ఇసుక అక్రమాలపై నివేదికను సిద్ధం చేసి పంపించగా ప్రభుత్వ యంత్రాంగం స్పందనపై ఉత్కంఠ నెలకొంది. సుంకెట్‌లో ఇసుక తరలించడానికి వారానికి రెండు రోజుల పాటు అనుమతులు ఇస్తుండగా వే బిల్లుల జారీ, బిల్లులు లేకుండా ఇసుక తరలించడానికి వ్యాపారులు అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు ఇస్తున్నారని అధికారులు నివేదికలో వివరించినట్లు సమాచారం. ఇసుక రవాణాకు సంబంధించి పోలీసు, రెవెన్యూ అధికారులకు ఒక్కొక్కరికి ప్రతి వారం రూ.5వేల నుంచి రూ.70వేల వరకు ముడుపులు ఇస్తున్నారని విజిలెన్స్ విచారణలో తేలినట్లు సమాచారం. లక్కోరా కేంద్రంగా పగటి పూట ఇసుకను డంపింగ్ చేసి పెద్ద పెద్ద వాహనాల్లో రాత్రిపూట అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఇందులో అధికార పార్టీ నాయకుల పాత్ర ఉందని విజిలెన్స్ అధికారులు తమ నివేదికలో వెల్లడించారని తెలిసింది. విజిలెన్స్ నివేదికపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలియాల్సి ఉంది.

ప్రకృతి వ్యవసాయంతోనే భూములు సారవంతం



మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ అంజయ్య

కమ్మర్‌పల్లి:రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తే భూములు సారవంతంగా మారాతాయని రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అంజయ్య పేర్కొన్నారు. దీంతో క్రిమిసంహారక, అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆహారం పొందగలుగుతామని తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయంలో పురుగుల మందులు, ఎరువుల వినియోగం తగ్గడంతో పంట సాగు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఆవు పేడ, మూత్రంతో జీవామృతం, ద్రవ, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్ని అస్త్రం వంటి పంటను నాశనం చేసే పురుగు మందులు తయారవుతాయని వెల్లడించారు. విత్తన శుద్ధి కోసం బీజామృతం వంటివి తయారు చేసుకోవచ్చన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. రైతులు కిసాన్ సారథి టోల్ ఫ్రీ నంబర్ 18001252175కు కాల్ చేసి తమ సమస్యలను తెలిపితే శాస్త్రవేత్తలు పరిష్కార మార్గాలు చూపుతారని తెలియజేశారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ బి. రాజ్‌కుమార్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత, సేద్య శాస్త్రవేత్త ఎన్. స్వప్న, మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ, ఏఈవోలు వినయ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంవో ఆదేశాలు బేఖాతరు

- ఆర్మూర్ మున్సిపాలిటీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపని అధికారులు

ఆర్మూర్: మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలని సీఎంవో ఇచ్చిన ఆదేశాలను అధికారులు బేఖాతరు చేస్తున్నారని మున్సిపల్ బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి శుక్రవారం ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో దొంగ బిల్లులతో మొరం తరలించడం, కాలం చెల్లిన వాహనాల కొనుగోళ్లు, అక్రమ కట్టడాలకు ఇంటి నెంబర్లు కేటాయించడం తదితర అంశాలపై గతేడాది నవంబర్‌లో సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశామన్నారు. స్పందించిన అధికారులు విచారణ జరపాలని సీఎంవో సెల్ నుంచి గత నెల 17వ తేదీన కలెక్టర్‌కు ఆదేశాలను జారీ చేశారని వివరించారు. సంబంధిత అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి విచారణ జరపకుండా అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.

న్యాయమూర్తిపై దాడి అమానుషం



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న నర్సయ్య

ఆర్మూర్ : న్యాయమూర్తిపై జీవిత ఖైదు అనుభవిస్తున్న ముద్దాయి దాడికి పాల్పడటం అమానుషమైన చర్య అని ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ బార్ అసోసియేషన్ సెక్రటరీ అరుణ్ కుమార్, న్యాయవాదులు పండిత్ కృష్ణ, గంగారెడ్డి, తులసిదాస్, జగన్, నరేందర్, రమేష్, శ్రీధర్, జగదీష్, గంగాధర్, అశోక్, దేవన్న, విజయలక్ష్మి, శ్యామ్, గణేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా శ్రీ కృష్ణ ఆలయ వార్షికోత్సవం



రుక్మిణి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు, భక్తులు

బాల్కొండ : మండల కేంద్రంలోని శ్రీ కృష్ణ మందిరం నాల్గో వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారికి అంకురార్పణ, పుణ్యాహవచనం, ధ్వజారోహణం చేపట్టారు. అనంతరం రుక్మిణి కల్యాణాన్ని కమనీయంగా చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేపట్టారు.

ప్రారంభమైన అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజలు చేస్తున్న భక్తులు

మాక్లూర్ : మండలంలోని అడవి మామిడిపల్లి శివారులో గల అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అర్చకుడు కుమారస్వామి ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహాలను శుద్ధి చేసి అలంకరించారు. అభిషేకం చేసి భక్తుల దర్శనానికి అనుమతించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ట్రస్ట్ చైర్ పర్సన్ అమృతాలత ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ఎడపల్లి (బోధన్): మండలంలోని జానకంపేట శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండీని ఆలయ నిర్వాహకులు శుక్రవారం లెక్కించారు. వారం రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.1,93,311 వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

ముగిసిన మల్లన్న ఉత్సవాలు



బాల్కొండలో రథం తిప్పుతున్న భక్తులు

బాల్కొండ: మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన మల్లన్న ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. మల్లన్న గుట్ట వద్ద నుంచి రథంను గ్రామంలోకి తీసుకువచ్చి ప్రధాన వీధుల్లో తిప్పారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నందిపేట్‌లో పెద్దమ్మ తల్లి బోనాలు



నందిపేటలో బోనాలు తీస్తున్న మహిళలు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం మహిళలు బోనాలు తీశారు. ఇందులో భాగంగా ఉదయం పెద్దమ్మ తల్లికి అభిషేకం చేసి ఓడి బియ్యం పోశారు. మహిళలచే శనివారం కుంకుమార్చన ఉందని, అనంతరం శ్రీ కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్‌కు పాద పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మార్కండేయ మందిర ఆలయ వార్షికోత్సవం



కొటార్మూర్ మార్కండేయ మందిరంలో ప్రత్యేక పూజలు చేస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

పెర్కిట్(ఆర్మూర్): మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్‌లో శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరం మూడో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు శాల ప్రసాద్, సాంబార్ స్వామి, జక్కుల ప్రకాశ్, అశోక్, పోశెట్టి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత జీసీసీ కమ్మర్‌పల్లి జట్టు



ట్రోఫీ అందజేస్తున్న ఎస్సై అనిల్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో బ్రహ్మంగారి జాతరను పురస్కరించుకొని గ్రీన్‌ఫీల్డ్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో జీసీసీ జట్టు విజేతగా నిలిచింది. 16 జట్లు పాల్గొన్న ఈటోర్నమెంట్‌లో శుక్రవారం జీసీసీ, మెండోరా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో విన్నర్‌గా జీసీసీ కమ్మర్‌పల్లి, రన్నర్‌గా మెండోరా జట్టు నిలిచింది. విజేతలకు కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సుంకరి సురేష్, గుండోజి భరద్వాజ్, రెంజెర్ల నర్సారెడ్డి, జడల భరత్, రంజిత్, చైతన్య, బాస్కర్, రాజు పాల్గొన్నారు.

పరిశుభ్ర వాతావరణంలో వంటలు చేయాలి

- అదనపు కలెక్టర్ అంకిత్



ఆర్మూర్‌లో గిరిజన బాలుర పాఠశాలలో అన్నం పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్

ఆర్మూర్: పరిశుభ్ర వాతావరణంలోనే విద్యార్థుల కోసం వంటలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) అంకిత్ సూచించారు. పట్టణంలోని పలు గురుకుల పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, హౌజింగ్ బోర్డులోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, పిప్రి రోడ్డులోని ఆర్మూర్, వేల్పూర్ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల, పాఠశాలలతో పాటు పెర్కిట్‌లోని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో వంటలను పరిశీలించి, వండుతున్న విధానాలను తెలుసుకొని సూచనలిచ్చారు. మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గంగామణి ఉన్నారు.

ఘనంగా తల్లిదండ్రుల ఆరాధన దినోత్సవం



సరస్వతి విద్యా మందిర్‌లో ఆరాధన దినోత్సవంలో పాల్గొన్న తల్లిదండ్రులు

ఆర్మూర్: పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో తల్లిదండ్రుల ఆరాధన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో కూడిన విలువలు నేర్పే పాఠశాలలు శిశు మందిరాలని వక్తలు కొనియాడారు. శిశు మందిరాల్లో మాత్రమే తల్లిదండ్రుల విలువల్ని తెలుపుతూ, మన ఆచారాలను తెలిపే విధివిధానాలు నేర్పుతున్నారని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులకు పాద సేవ చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యం



సంగంలో అదనపు విద్యుత్ అనుసంధానాన్ని ప్రారంభిస్తున్న విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్

బోధన్‌రూరల్ : నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరానే టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థ లక్ష్యమని విద్యుత్ శాఖ ఎస్ఈ ఆర్.రవీందర్ అన్నారు. బోధన్ మండలంలోని సంగం గ్రామంలో రుద్రూర్ ఫీడర్ (సబ్ స్టేషన్) నుంచి విద్యుత్ సరఫరా లైన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రూర్‌లో రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన 33 కేవీ నుంచి సంగం సబ్‌స్టేషన్‌కు విద్యుత్ లైన్‌ను అనుసంధానం చేశామన్నారు. ప్రతిఒక్కరూ విద్యుత్‌ను అవసరం మేరకు పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలు, ఇబ్బందులు ఉంటే స్థానిక విద్యుత్ అధికారులు, సిబ్బందికి సమాచారం అందించి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈ రమేష్, బోధన్ డీఈ ఎండీ ముక్తార్, ఏడీఈ నగేష్, రాజశేఖర్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీ మాలలను నట్టేట ముంచింది'



బోధన్‌లో మాట్లాడుతున్న మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి

బోధన్ : కాంగ్రెస్ పార్టీ మాలలను నట్టేట ముంచిందని, ఆ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిస్తామని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి అన్నారు. పట్టణంలోని శక్కర్‌నగర్‌లో హరిజన సుధార్ సమితి, మాల సంఘం నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమిషన్ నివేదిక ప్రతుల దగ్ధం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని వీడి మాలలు బయటకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ ఉపాధ్యక్షుడు కారం స్వామి, హరిజన సుధార్ సమితి ప్రతినిధులు పెరక స్వామి, పల్నాటి యాదగిరి, నీరడి అశోక్, బాలకృష్ణ, మల్లేశం, కాపర్ల స్వామి, శ్రీనివాస్, లక్ష్మణ్, కేశవ్, లింగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

సెప్టిక్ ట్యాంక్ వర్కర్స్‌కు కేవైసీ క్యాంపు

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సీడీఎంఏ ఆదేశానుసారం మున్సిపల్ కమిషనర్ రాజు ఆధ్వర్యంలో సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు కేవైసీ క్యాంపును శుక్రవారం నిర్వహించారు. నమస్తే స్కీంలో భాగంగా ఈ క్యాంపును నిర్వహించారు.సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, సీఎస్‌సీ ఆపరేటర్ దేవేందర్, సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	నిదురించు జహాపనా(తెలుగు)-12.55 లైలా (తెలుగు)- 3.30 9.00 బ్రహ్మానందం(తెలుగు)-6.10 చావా(హిందీ)-9.15
స్క్రీన్-2 –	కెప్టెన్ అమెరికా - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	లైలా (తెలుగు) -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-4	తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	చావా (హిందీ)-11.00 1.45 4.40 7.35 10.30
స్క్రీన్-2	లైలా - 1.30, 7.30
స్క్రీన్-3	బ్రహ్మానందం (తెలుగు)-11.00, 1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కెప్టెన్ అమెరికా - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	చావా (హిందీ) - 10.05 1.15 4.25 7.35 10.45
స్క్రీన్-3	తండేల్ (హిందీ) - 10.15 నిదురించు జహాపన - 1.00, 7.20 చావా (హిందీ) - 4.05, 10.25
స్క్రీన్ -4	తల (తెలుగు) - 10.00, 7.10 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) - 1.15, 10.25 బ్రహ్మానందం (తెలుగు) - 4.00
లలితామహల్	తండేల్(తెలుగు)-11.00, 2.00, 6.00, 10.00
దేవి	లైలా (తెలుగు) - 11.00, 2.00, 6.00, 10.00
నటరాజ్	చావా (హిందీ)-11.00, 2.00, 6.00, 10.00
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	82,230		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	120
స్కిన్‌లెస్	220	మటన్	800

సంక్షిప్తం

అమరవీరులకు జోహార్లు

నందిపేట్(ఆర్మూర్): పూల్వామా దాడిలో అమరులైన జవాన్లకు సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం నందిపేట మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికి జోహార్లు అంటూ నినాదాలు చేశారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

కమ్మర్‌పల్లి: జిల్లా కేంద్రంలో ఈనెల 17న నిర్వహించే కర్నాటి యాదగిరి సంతాప సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఈమేరకు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సారా సురేష్, సత్తెక్క, అశోక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ..

బోధన్‌టౌన్ : పట్టణంలోని శ్రీ కోట మైసమ్మ సహిత లక్ష్మి నరసింహ స్వామి ఆలయవార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను శుక్రవారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు పసులోటి గోపికిషన్ మాట్లాడారు. మార్చి 4 నుంచి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, సీఐ వెంకట నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు కోనేటి కృష్ణ, సుదర్శన్, గౌతమ్, విజయ్, లింగం తదితరులున్నారు.

వరిలో తడి, పొడి సాగుపై రైతులకు అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): మండలంలోని పిప్రి, మంథని, మగ్గిడి, ఖానాపూర్, అమ్దాపూర్ గ్రామాల్లో శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరిలో తడి, పొడి సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ గుర్లపెల్లి సాయికుమార్ మాట్లాడుతూ వరి సాగులో నీటిని ఆదా చేసే పద్ధతులను అమలు చేసుకోవాలన్నారు. తడి, పొడి విధానంలో 45 తడులతో వరి సాగు చేస్తూ నీటిని ఆదా చేయవచ్చన్నారు.. కార్యక్రమంలో పిప్రి సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి, రెడ్డీస్ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ఓంకార్, రైతులు పాల్గొన్నారు.

బినోల విద్యార్థినికి అభినందన

నిజామాబాద్‌అర్బన్: నవీపేట మండలం బినోల ఉన్నత పాఠశాల విద్యార్థిని కన్నం భవానిని డీఈవో అశోక్, హెచ్ఎం అభినందించారు. ఇటీవల ఆమె ప్రధాని మోదీ పరీక్షా పే చర్చలో పాల్గొంది. ఈకార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీని భవాని ప్రశ్న అడుగగా, స్పందించిన ప్రధాని జవాబు ఇచ్చారు. ఈసందర్భంగా విద్యార్థిని ప్రశ్నకు ప్రధాని సమాధానం ఇవ్వడంతో డీఈవో ప్రశంసించారు.

కోటగిరిలో ఆరోగ్య శిబిరం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం సంజీవని ఆసుపత్రి, కోటగిరి అభయ హస్తం సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ ఇంతియాజ్ బేగం రోగులుకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అభయహస్తం అధినేత బర్ల మధుకర్ , ప్రభాకర్, సాయిలు, మిర్జాపూర్ సాయన్న, బేగారి రాములు, కన్నం సాయిలు, దొలయ్య,శ్రీను, అబ్బయ్య, బొర్రా వినోద్, హాస్గుల విజయ్, శ్రీకాంత్, ఇందూర్ సాయిలు, పాల సాయి కుమార్, లింగయ్య,గంగాధర్, తదితరులున్నారు.